

నేటి నుంచి నాలుగు రోజులపాటు
మిషన్ భగీరథ నీరు నిలిపివేత

దిలావర్‌పూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మాడెగాం లోని 130 ఎల్ఎండీ నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ పనుల దృష్ట్యా మిషన్ భగీరథ నీటి సరఫరాను సోమవారం నుంచి 12వ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు మిషన్‌భగీరథ డీఈఈ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 13 నుంచి నీటి సరఫరా ఉంటుందన్నారు. నిర్మల్ పట్టణం, రూరల్, దిలావర్‌పూర్, మామడ, సారంగాపూర్ ప్రజలు సహకరించాలని కోరారు.



బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ | బాసర సరస్వతీ అమ్మవారి దేవాలయం | బాసర గోదావరి

అధ్యక్షా..!

- నిధుల వెనక్కితో బాసర ఆలయ అభివృద్ధికి ఆటంకం
- నిధులు రాక ట్రిపుల్ ఐటీకి కష్టాలు
- ప్రభుత్వం స్థలం చూయించక మూడేళ్లుగా బాసరకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఏర్పాటులో జాప్యం
- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

బాసర, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : బాసర క్షేత్రం అభివృద్ధి నిధుల కోసం ఎదురు చూస్తోంది. సమాఖ్య రాష్ట్రంలో అన్నిట్లో నిర్లక్ష్యానికి గురైంది. ఇక్కడి ప్రాంతం ప్రత్యేక రాష్ట్రం అభివృద్ధి కోసం ఆశగా ఎదురుచూస్తోంది. ప్రత్యేక రాష్ట్రంలోనైనా అభివృద్ధి చెందుతుందని భావించారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు కావస్తున్నా ఇంకా బాసర ప్రాంతవాసులు అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ) ఉండగా దేశంలోనే రెండో ప్రాచీనా దేవాలయం సరస్వతి అమ్మవారి ఆలయం ఇక్కడ ఉంది. ఈ రెండు సంస్థలు గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతునే ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో ఉన్న ఒకే ఒక్క రైల్వేస్టేషన్ బాసరలో ఉంది. రైల్వేలైన్ జాతీయ రహదారి కనెక్టివిటి ఉన్న బాసర ప్రాంతానికి పక్కన నుండే వెళ్లే గోదావరి తీరం అదనపు ఆకర్షణగా నిలుస్తోంది. మంచి పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు అనుకూలంగా ఉన్న ప్రాంతం ఇలా బాసర అభివృద్ధికి కావాల్సింది నిధులు మాత్రమే. నేటి నుంచి నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బాసర వాసుల ఎజెండాపై ప్రత్యేక కథనం.

నిధుల వెనక్కి. అటకెక్కిన అమ్మవారి మాస్టర్ ప్లాన్

రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో బాసర అమ్మవారి క్షేత్రం ఒకటి. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు అక్షర శ్రీకారం జరిపించేందుకు దేశంలోని నలుమూలల నుంచే కాకుండా ప్రవాస భారతీయులు అమ్మవారి చెంతకు తరలివస్తారు. బాసర పుణ్యక్షేత్రంలో వసతులు లేకపోవడంపై భక్తుల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల విన్నపాల మేరకు రూ. 50 కోట్లు కేటాయించింది. అందులో 8 కోట్లు వివిధ పనులకు ఖర్చు చేశారు. మిగిలిన రూ.42కోట్లు ఈ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. దీంతో బాసర అమ్మవారి మాస్టర్‌ప్లాన్ అభివృద్ధి ఆటకెక్కింది. నిధులు లేక కదలిక లేదు. అమ్మవారి దాతలు అభివృద్ధి కోసం రూ. కోట్లు నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అనుమతించకపోవడం పెద్ద సమస్యగా మారింది. ఒక పక్క నిధులను వెనక్కి తీసుకోవడం, మరో పక్క అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చినా అనుమతులు ఇవ్వకపోవడం స్థానికుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది.

వెనక్కి తీసుకున్న నిధులను విడుదల చేయాలి

• గంగాశ్యాం, బాసర

గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాసర అభివృద్ధి కోసం రూ. 50 కోట్లు కేటాయించింది. అందులో రూ. 42 కోట్లు, ఇప్పటి ప్రభుత్వం వెనక్కి తీసుకోవడంతో అభివృద్ధి ఆగిపోయింది. తీసుకున్న నిధులను వెంటనే ప్రభుత్వం తిరిగి ఇవ్వాలి. బాసర అమ్మవారి ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.

నిధులు లేక ట్రిపుల్ ఐటీ

పదవ తరగతి వరకు గ్రామీణ ప్రాంతాల్లో చదువుకొని ఉన్నత సాంకేతిక విద్యను అభ్యసించే స్తోమత లేని వారి కోసం ఏర్పాటు చేసిన ఆర్జీయూకేటీ బాసరలో ఉంది. రాష్ట్రంలో ఉన్న ఈ తరహా ఒక్క యూనివర్సిటీ ఇదే. ప్రస్తుతం 9 వేల మంది విద్యార్థులు ఇక్కడ చదువుకుంటున్నారు. పూర్తి హాస్టల్ వసతితో కూడిన విద్యాబోధన. ఇక్కడ చేరిన విద్యార్థులు చదువుకొనే ఆరు సంవత్సరాల పాటు ప్రభుత్వమే ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఫీజు చెల్లిస్తోంది. ఏడాదికి రూ. 100 నుంచి 150 కోట్ల బడ్జెట్ అవసరముంటే రాష్ట్ర ప్రభుత్వం 30 నుంచి 40 కోట్లు మాత్రమే తమ బడ్జెట్‌లో కేటాయిస్తూ వస్తోంది. అసలు కేటాయించిన అరకొర నిధులు కూడా పూర్తిగా విడుదల చేయడం లేదు. దీంతో బాసర ట్రిపుల్ ఐటీ నిధులు లేక కొట్టుమిట్టాడుతోంది. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో జాప్యం జరుగుతోంది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతీ నెల ఉద్యోగుల జీతభత్యాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ. 100 కోట్ల బకాయి ఉంది. వేలాది మంది చదువుకునే ఈ విశ్వవిద్యాలయానికి నిధులు రాకపోవడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

స్థలం లేక కేంద్రీయ విద్యాలయం పెండింగ్

ఇటీవలే రాష్ట్రంలో వివిధ జిల్లాలకు కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు మంజూరయ్యాయి. కానీ మూడేళ్ల కిందట నిర్మల్ జిల్లా బాసరకు మంజూరైన కేంద్రీయ విద్యాలయం ఇప్పటికీ ఏర్పాటు కాలేదు. అవసరమైన ప్రభుత్వం స్థలం చూయించకపోవడంతో విద్యాలయం ఏర్పాటు నిలిచిపోయింది. ఒక మంచి విద్యాలయం మంజూరైతే అవసరమైన స్థలం చూయించకలేని స్థితిలో జిల్లా అధికార యంత్రాంగం ఉంది. ఇలాగే కొనసాగితే ఆ విద్యాలయం వెనక్కి వెళ్లే పరిస్థితి ఉంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పర్యాటకానికి అనుకూలం

ప్రస్తుతం అమ్మవారి ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారు. నదీ తీరంలో గల అమ్మవారి క్షేత్రంలో భక్తులు ఆహ్లాదకరంగా గడిపేందుకు అనువైన ప్రదేశాలు లేవు. పార్కులు, వాటర్ పార్కులు వంటివి కనువిందు చేసే స్థలాలు కరువు. నదీ తీరంలో గల ఉన్న ఈ అమ్మవారి పుణ్యక్షేత్రాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు అనువైన ప్రాంతం. హైదరాబాద్‌కు కేవలం 200 కిలో మీటర్ల దూరంలో ఉన్న బాసరలో పర్యాటకంగా అభివృద్ధి చేస్తే భక్తుల తాకిడి పెరిగే అవకాశం ఉంది. రైల్వేలైన్‌తో పాటు జాతీయ రహదారి కనెక్టివిటి ఉన్న ప్రాంతం. ఫారెస్టు, పర్యాటక, దేవాదాయ శాఖ, ఆర్ అండ్ బీ వంటి శాఖలు దృష్టి పెడితే బాసర పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటకులు భావిస్తున్నారు. బాసరలో ప్రముఖ దేవాలయము, విశ్వవిద్యాలయం ఉన్న బాసరలో వైద్య సేవలు కూడా అంతంత మాత్రంగానే అందుబాటులో ఉన్నాయి. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రాథమిక చికిత్స మాత్రమే పరిమితమవుతోంది. ఇక్కడి ప్రాంతవాసులు బాసరకు వచ్చే యాత్రికులు అత్యవసర వైద్యసేవల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం 30 పడకల ఆసుపత్రి నిర్మించాల్సిన అవసరం ఉంది.

పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలి

• బి. రమేష్, బాసర

దేశంలోనే రెండో సరస్వతీ దేవాలయం బాసరలో ఉంది. దూరం నుంచి వచ్చే యాత్రికులకు ఇక్కడున్న సౌకర్యాలు సరిపోవడం లేదు. భక్తులు ఇక్కడ గడిపే విధంగా మంచి వసతులతో పాటు ఆహ్లాదకర ప్రదేశాలను ఏర్పాటు చేసి పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయాలి.

జీవన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలి



పాల్గొన్న విద్యార్థులు



మాట్లాడుతున్న సైకాలజిస్ట్ సాంబమూర్తి

బాసర, డిసెంబరు, 8 : (ఆంధ్రజ్యోతి) : ప్రతీ విద్యార్థి చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, జీవన నైపుణ్యాలను మెరుగుపరుచుకున్నప్పుడే ఉన్నత లక్ష్యం, వృత్తిపరమైన విజయాలు సాధించడానికి అవకాశం కలుగుతుందని, వ్యక్తిత్వ వికాసనిపుణులు, సాంబమూర్తి తెలిపారు. ఆదివారం ఆర్జీయూకేటీ బాసరలో వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ అధ్యక్షతన జీవన నైపుణ్యం పరీక్షల సన్నద్ధం కోసం ఆచరణాత్మక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు భయాందోళనకు గురికావద్దని, ప్రశాంతతో కూడిన ఆలోచనలను కలిగి ఉండాలని, లక్ష్యంపై దృఢ నిశ్చయముతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాము ఎంచుకున్న రంగంలో రాణించాలంటే ముందుగా కృషి పట్టుదలతో దానికి సంబంధించి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం వివరించారు.

ప్రభావవంతమైన పరీ క్షల తయారీ కోసం అధ్యాయన ప్రణాళికను రూ పొందించడం క్రమం తప్పకుండా సాధన చేయ డం, సమయ నిర్వహణ నైపుణ్యాలను అభివృద్ధి చేయడం వంటి ప్రాముఖ్యతను వివరించారు. జీవితంలో విజయాన్ని సాధించడంలో గ్రోత్ మైండ్‌సెట్‌ను పెంపొందించుకోవడం, పనులకు ప్రాధాన్యత ఇవ్వడం, సమయాన్ని సమర్ధ వంతంగా నిర్వహించడం ప్రాముఖ్యతను పరీక్ష లకు సన్నద్ధత అంటే కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడమే కాదు. జీవితంలో విజయం సాధించడంలో మీకు సహాయపడే నైపుణ్యాలు, జ్ఞానాన్ని పెంపొందించుకోవడమని తెలిపారు. కార్యక్రమం అనంతరం అధ్యాపకులు, ఉద్యోగులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ డాక్టర్ విఠల్, సమన్వయకర్త డాక్టర్ రాములు, డాక్టర్ అజయ్, అధ్యాపకులు, ఉద్యోగులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ మేళాలో మెరిసిన విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులు అంకిత, శ్వేత



ఎంపికైన విద్యార్థులు

భైంసా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని కేజీబీవీ విద్యార్థులు జిల్లా స్థాయి ఇన్స్‌స్పైర్ మేళాలో మెరిసారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు నిర్మల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మేళాలో భైంసా కేజీబీవీకి చెందిన 10వ తరగతికి విద్యార్థులు జె.అంకిత,ఎల్.శ్వేతలు రూపొందించిన అవిష్కరణ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యింది. ఆకస్మిక వర్షాలు కురిసిన సమయంలో చాప ద్వారా వరిధాన్యాన్ని కాపాడుకునే అంశంపై విద్యార్థుల ప్రాజెక్టు రూపొందించి ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపల్ అప్పాల జ్యోతి , ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సీహెచ్ శైలజ గైడ్ టీచర్‌గా పాఠశాల విద్యార్థులు ఇరువురు ఇన్‌స్పైర్ మేళాలో పాల్గొని తాము రూపొందించిన ప్రాజెక్టు ప్రదర్శనతో అందరిని ఆలోచింప చేశారు. జిల్లాలో 18 కేజీబీవీ పాఠశాలలు ఉండగా రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మేళాకు భైంసా కేజీబీవీ పాఠశాల ఒకటే ఎంపిక కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. .

నర్సాపూర్(జి) : మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి ప్రదీప్ జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యాడు. వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సుర క్షితంగా కాపాడటం (డిజాస్టర్ మేనే జ్మెంట్) అనే ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. విద్యార్థికి పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కిషన్ రావు, ఉపాధ్యాయులు అభినందించారు.

సోన్ : ఇటీవల జిల్లా ఇన్స్పైర్ ప్రదర్శనల పోటీలు మండలంలోని జాఫ్రాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైష్ణవి, అలేఖ్యలు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు నాగేష్ కుమార్ ఆధ్వర్యంలో తయారు చేసిన 'టాయిలెట్స్ వాటర్ వినియోగంకు సంబంధించిన ప్రదర్శన రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు తోడిశెట్టి పరమేశ్వర్ తెలిపారు. పలువురు విద్యార్థులను అభినందించారు.

'మానవహక్కుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి'

భైంసా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బృందావన్ గార్డెన్స్‌లో ఈ నెల 10న నిర్వహించే మానవ హక్కుల దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని స్నేహసొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డా.మహిపాల్, ఎస్.సిద్దయ్యలు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానికంగా విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తమ సొసైటీతో పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ భైంసా డైమాండ్, దివ్యాంగుల అసోసియేషన్ భైంసా సంయుక్తంగా మానవహక్కుల దినోత్సవ వేడుకలతో పాటు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా వివరించారు. ఇందులో దివ్యాంగులతో యోగా, సాంస్కృతిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. అంతేకాకుండా దివ్యాంగులకు సేవలు అందిస్తున్న వివిధ సంస్థలకు అభినందన కార్యక్రమాన్ని సైతం చేపడుతున్నామని వివరించారు. కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.దామోదర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.కాశీనాథ్‌తో పాటు పలువురు ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆదిలాబాద్ జిల్లాపై కేంద్రం నిర్లక్ష్యం

- డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరి రావు
- నవోదయ విద్యాలయం ప్రకటించకపోవడంపై అసంతృప్తి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల కేంద్రప్రభుత్వం ప్రకటించిన నవోదయ విద్యాలయాల కేటాయింపులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కే. శ్రీహరిరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో ఏ ఒక్కచోట నవోదయ ఏర్పాటు చేయకపోవడం కేంద్ర అసమర్థతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ఎమ్మెల్యేలు, ఎంపీల వైఫల్యమే కారణమని ఆయన ప్రకటనలో ఆరోపించారు. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న నవోదయ విద్యాలయాలు కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసినవేనన్నారు. దీన్ని బట్టి చూస్తే కేంద్రం విద్యారంగాన్ని బలోపేతం చేయడంలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు.

లోకేశ్వరం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వెలమ కులస్తులను దూషించాడని, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం లోకేశ్వరం మండలంలోని వెలమ కులస్తులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... షాద్‌నగర్ ఎమ్మెల్యే వీరపల్లి వంకర్ వెలమ కులస్తుల పై దూషించడమే కాక భౌతిక దాడులు చేస్తామని మాట్లాడడం, అందరి మనసులను బాధపరచినందున, అదేవిధంగా అతడు వెలమ కులస్తులపై భౌతిక దాడులు చేస్తామని బెదిరించినందున తామంతా భయాందోళనకు గురవు తున్నామని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్ర మంలో చిన్నారావు, జయసాగర్ రావు, వెంకట్రావు, రత్నాకర్ రావు, శ్రీనివాసరావు, రవీందర్ రావు, రమణారావు, కాంతారావు, నర్సింగ్ రావు, రామారావు, వివిధ గ్రామాల వెలమ కులస్తులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న కులస్తులు

యువనాయకులదే కీలక పాత్ర

• ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సమరసింహారెడ్డి

ఖానాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చడంలో యూత్ కాంగ్రెస్ ది కీలక పాత్ర అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. ఇటీవల యూత్ కాంగ్రెస్ ఎన్నికల ఫలితాలు వెలువడైన నేపథ్యంలో నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొద్దుటూరి సమ రసింహారెడ్డి ఆదివారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును ఉట్నూర్‌లోని తన నివాసంలో కలిశారు. ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన సమరసింహా రెడ్డి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృషి చేయాలని సూచించారన్నారు.

అత్యాచారం కేసులో వ్యక్తి రిమాండ్

లక్ష్మణచాంద, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో ఓ గ్రామా నికి చెందిన బొమ్మరేని సాగర్(36) అనే వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సుమలత ఆదివారం తెలిపారు. మూడవతరగతి చదువుతున్న ఎనిమిది సంవత్సరాల బాలిక స్కూల్‌కు వెళ్లకుండా ఇంటి వద్దే ఉండగా ఎవరూ లేని సమయంలో సాగర్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఈ విషయం తెలిసిన తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించగా ఫోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు ఆమె పేర్కొన్నారు.

గొర్రెను కాపాడబోయి ఒకరి మృతి

భైంసా రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేగాం గ్రామంలో ఆదివారం గొర్రెను కాపాడబోయి నీటిలో మునిగి గణేష్ మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేగాం గ్రామానికి చెందిన హల్దా గణేష్(36) గొర్రెలను మేత కోసం ప్రతిరోజు లాగానే తీసుకువెళ్లాడు. ఆదివారం గొర్రెలకు నీరు తాగించడానికి తీసుకువెళ్లిన గణేష్ ఒక గొర్రె నీటిలో మునిగిపోతుందని గమనించి కాపాడబోయి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. భార్యసాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. మృతుడికి ద్దరు కుమారులు ఉన్నారు.

కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు



గ్రేడింగ్ బెల్ట్ అందజేస్తున్న జేకేఏ

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : వాసవి హైస్కూల్‌లో ఆదివారం జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. 60 మంది విద్యార్థులు సర్టిఫికెట్లు అందుకున్నారు. జేకేఏ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్ సింగ్ భాటియా, జిల్లా అధ్యక్షుడు కొండాజీ శ్రీకాంత్, స్కూల్ కరస్పాండెంట్ జగదీష్ రెడ్డి, మృణాళిని పాల్గొన్నారు.

పే స్కేల్ అమలు చేసే వరకు దీక్ష

● సమగ్ర శిక్ష ఉద్యోగులు


రిలే దీక్షలో పాల్గొన్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేస్కేల్ అమలు చేసే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని ఆ సంఘం నాయకులు తెలిపారు. సమగ్ర శిక్షణ ఉద్యోగులు కొనసాగిస్తున్న రిలే నిరాహార దీక్ష ఆదివారం కొన సాగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సమగ్ర శిక్ష ఉద్యోగులను చర్చలకు పిలిచి క్రమబద్ధీకరిస్తున్నట్టు హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శులు సిహెచ్ హరిప్రసాద్ ధర్నా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలి పారు. సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి, సంఘ నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకులు రాందాస్, వేణు గోపాల్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించాలి

నిర్మల్ కల్చరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని గురుకుల పాఠశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఓయూ విద్యార్థి సంఘ నాయకులు నాగేందర్, అవినాష్ డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ... నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఇటీవల విషాహారం తిని అనేక మంది ప్రాణాలు కోల్పోవడం అనారోగ్యానికి గురికావడం జరుగుతోం దన్నారు. ఎక్కువ వరకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు బలవుతున్నారన్నారు. ప్రభుత్వం గురుకులాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గురుకులాల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం విజయోత్సవాలు జరుపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. విద్యార్థులకు న్యాయం చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఘనంగా సాయిబాబా పల్లకిసేవ

సోన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ మండలంలోని న్యూ ముజ్గి గ్రామంలో 15, 12, 20, 24 ఆదివారం జరిగే దత్త జయంతి సందర్భంగా ముజ్గి గ్రామంలో ఘనంగా సాయిబాబా పల్లకి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా సాయి సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ... ఆధ్యాత్మికతోనే ఆనందమయ జీవితం గడుపు తారన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక బాటలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, సాయన్న, మహిళలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీడని మబ్బులు

నిర్మల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లాలో ఆదివారం సైతం ఆకాశం మేఘావృతమై కనిపించింది. గత కొద్ది రోజులుగా జిల్లా వ్యాప్తంగా మిశ్రమ వాతావరణం కొనసాగుతోంది. ఆకాశంలో మబ్బులు కమ్ముకొని ఉండటంతో చలి తీవ్రత పూర్తిగా తగ్గిపోయింది. వాతావరణం చల్లగా ఉన్నప్పటికీ ఇళ్లలో ఫ్యాన్ లేకుండా ఉండలేని విధంగా ఉక్కపోత కనిపిస్తోంది. జిల్లాలో అత్యల్పంగా 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

వాహనాల తనిఖీ


వాహనదారులను తనిఖీ చేస్తున్న పోలీసులు

నర్సాపూర్(జి), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : ఆదివారం ఎస్సై హన్మాండ్లు తన సిబ్బందితో సాయంత్రం సమయంలో తిమ్మాపూర్ దగ్గర వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురు వాహనాల యజమానులపై నర్సాపూర్(జి) ఎస్సై హన్మాండ్లు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేశారు.

మిస్సింగ్ కేసు నమోదు

నర్సాపూర్(జి), డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుస్లీ గ్రామానికి చెందిన చాకటి చిన్న భూమన్న (50) అనే వ్యక్తి గత గురువారం రాత్రి నుంచి కనిపించడం లేదు. అతని ఆచూకీ తెలుసుకునేందుకు అతని భార్య చాకటి భారతి పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్సై హన్మాండ్లు కేసు నమో దు చేసి విచారణ చేపట్టారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుని వేతనం విరాళం

భైంసా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కోతల్‌గావ్ గ్రామా నికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూనేరి శేఖర్ (శంకర్) తన తొలి వేతనా న్ని భైంసాలోని వివేకానంద అవాస కేంద్ర నిర్వాహణ వ్యవస్థకు విరాళంగా అం దించారు. డీఎస్సీ ద్వారా అక్టోబర్ మాసంలో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన కూనేరి శేఖర్ ప్రస్తుతం తానూర్ మండలంలోని బెల్‌తరోడా ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం తన తల్లి, తండ్రులు కూనే రి లక్ష్మీ, ఈరన్నలతో కలిసి వచ్చి అవాస కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం తాను అందుకున్న తొలి వేతనాన్ని తల్లితండ్రులతో కలిసి అవాస నిర్వాహకులకు అందచేశారు.

పోరుగర్జన సభను విజయవంతం చేయండి

● తుడుం దెబ్బ జిల్లా నాయకులు జ్ఞానేశ్వర్


సమావేశంలో మాట్లాడుతున్న తుడుం దెబ్బ జిల్లా నాయకులు జ్ఞానేశ్వర్

తలమడుగు , డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలోని ఇంద్ర వెల్లిలో ఈనెల 9న నిర్వహించిన ఆదివాసీ అస్తిత్వ పోరుగర్జన సభను విజయ వంతం చేయాలని తుడుం దెబ్బ జిల్లా నాయకులు కుంభజ్ఞానేశ్వర్ కోరారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని పూనాగూడ గ్రామంలో నిర్వహించి సమా వేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదివాసీ చట్టాలను, హక్కులు, జీవోలు అన్ని కూడా కాలరాస్తూ ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలపై ఆదివాసులపై చేస్తున్న దాడులను తిప్పి కొడుతూ ఆదివాసీల అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు డిసెంబర్ 9న గ్రామ గ్రామా ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జెండాలు ఎగురవేసి ఇంద్రవెల్లి రగల్ జెండా ఆదివాసీ అస్తిత్వం పోరు గర్జన సభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి చలో అసెంబ్లీ విజయవంతం చేయండి

బోథ్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులో జాప్యం నిరసిస్తూ సోమవారం చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోర్టు మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బి. శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం బిల్లులు చెల్లించక సర్పంచ్‌ల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక మాజీ సర్పంచ్ తరలిరావాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉట్నూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఇక్కడ చదువు కొని, ఎక్కడెక్కడో ఉంటున్న పూర్వ విద్యార్థులందరు మూడుదశాబ్దాల తర్వాత కలుసుకొని ముచ్చటించుకున్నారు. ఈ అపూర్వ విద్యార్థుల సంఘటన ఉట్నూర్ మండల కేంద్రంలోని జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చోటు చేసుకుంది. 1993-94 ఎస్ఎస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చుకున్నారు. సమ్మేళన కార్యక్రమానికి పూర్వఉపాధ్యాయులు నారాయణ, భాస్కర్,న రమేష్, ఆనందీశ్వర్, గంగామణి, చంద్రయ్య,రమేష్, వీరయ్య, రాజిరెడ్డిలు పాల్గొన్నారు. ముందుగా పూర్వ విద్యార్థులు గురువులకు ఘన స్వాగతం పలికారు .జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పూర్వ ఉపాధ్యాయులు అనుభవాలను, అనుబూతులను విద్యార్థు లతో పంచుకున్నారు. 30ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకుంటు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

రోజంతా ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు షేక్‌ఆదిల్, సాంబన్న, గంగాధరి, భూమేష్, చిన్నయ్య, డాక్టర్ శ్రీధర్, తాజ్, రాజానర్సింలు, రహెమాన్, అజీమ్, దేవిదాస్, సరితా, మంజుల, రజిని, అనిత తదితరులు పాల్గొన్నారు.


హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు

గురుకులాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

● బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్ మోయినోద్దిన్


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్ మొయినొద్దిన్

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేస్తుం దని, దాని కారణంగా విద్యార్థులు మరణిస్తున్నా పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్ మొయినొద్దిన్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురుకుల బాటలో గుర్తించిన పలు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గురుకులాల్లో అనేక సమస్యలున్నాయని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్‌పాయిజన్ ఘటనలు ఆందోళ నకరమని అన్నారు. ప్రతి గురుకులాల్లో తక్షణమే మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థుల సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని గురుకులాలకు మంత్రిత్వ శాఖను కేటా యించాలన్నారు. విద్యాశాఖకు సైతం మంత్రిని కేటా యించాలని, అధికారులు ప్రతి రోజు ఒకరి చొప్పున గురుకులాల్లో నిద్రించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ బిల్లులు, ఎగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో విద్యార్థులు అంటూ వ్యా ధుల భారిన పడడమే కాకుండా వెయిట్ లాస్ సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్య పరిస్థితుల పై ఇండ్లలో పిల్లల పట్ల మానసిక శోభ ఎదుర్కోవాల్సి వస్తుందని వారికి భద్రత కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అన్ని విద్యార్థి సంఘాల నేతలు గురుకులాలను సందర్శించేందుకు అనుమతి ఇవ్వాలని, అక్కడి గుర్తించిన సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకెళ్తే వాటిని పరిష్కరించే వీలు ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఇందులో బుట్టిశివకుమార్, వాఘ్మారే ప్రశాంత్, జెంగిలి ప్రశాంత్, సోయబ్, సలీమ్, ఆలం, రాజేశ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

అస్తిత్వ పోరాట దినోత్సవాన్ని జయప్రదం చేయండి


సమావేశంలో పాల్గొన్న ఆదివాసీ గిరిజన సంఘాల నాయకులు

ఇంద్రవెల్లి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): నేడు ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ, ఆదివాసీ సంఘాల ఉమ్మడి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం ఇంద్రవెల్లిలో నిర్వహించే ఆదివాసీ అస్తిత్వ పోరాట దినోత్సవాన్ని ఆదివాసీ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘాల సమన్వయ కర్త సీడాం భీంరావ్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆదివాసీ గిరిజన అమరవీరుల స్థూపం వద్ద ఆదివాసీ సంఘాల నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఇంద్రవెల్లిలో నిర్వహించే డిసెంబర్ 9న ఆదివాసీ అస్తిత్వ పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ అస్తిత్వ పోరుగర్జన బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ నేతలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, ఆదివాసీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేస్లాపూర్ సార్మేడీ మెస్రం వెంకట్రావు, ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు పూర్క బాపురావు, జిల్లా కోశాధికారి కోట్నాక్ బారిక్ రావు, ఆర్కా ఖమ్ము, కనక తుకారం, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పూర్క చిత్రు, మండల గౌరవాధ్యక్షులు జుగ్నాక్ భారత్, తదితరులు పాల్గొన్నారు.

కడెంలో ఉచిత వైద్య శిబిరం


కొనసాగుతున్న వైద్య శిబిరం

ఖానాపూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కడెం మండలంలోని గోండుగూడెం, కొలంగూడెం గ్రామా ల్లో డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం డాక్టర్ కావేరి జన్మదినాన్ని పుర స్కరించుకొని నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 200ల మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వ హించి ఉచితంగా మందులను అందజేశారు. అనం తరం 69 కుటుంబాలకు బ్లాంకెట్స్, స్వెటర్స్‌ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమంలో డాక్టర్ అప్పాల కావేరి ఫౌండేషన్ అధ్య క్షులు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చక్రధారి మాట్లాడుతూ... ఆదివాసి గిరిజనులు రక్తహీనత, పౌష్టికాహార లోపం వంటివి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. కార్యక్రమం లో కావేరి ఫౌండేషన్ కోశా ధికారి అప్పాల శశికళ, సభ్యులు తుమ్మల దేవరావు, అంబటి నారా యణ, మైస అరవింద్, రమణారెడ్డి, గోండుగూడెం పటేల్ కొమ్రం జగదీ రావు, పంచాయతీ కార్యదర్శి భూమేష్, కొలంగూడెం పటేల్ ఆత్రం శ్రీనివాస్, తెరవే నిర్మల్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల హన్మంతు, ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేష్, డా. కావేరి లైబ్రరీ ఇంచార్జి దీపక్ రెడ్డి, డా. శ్రీనివాస్, వైద్య సిబ్బంది రాజేష్, రవి, సిస్టర్ తిరుమల , తదితరులున్నారు.

సోనాల మండలం సమస్యలపై నేడు సమావేశం

బోథ్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నూతనంగా ఏర్పాటైన సోనాల మండల కేంద్రంలో వివిధ సమస్యల పరిష్కారానికి గాను సమావేశాన్ని సోమవారం సోమవారం ఉదయం 10 గంటలకు రైతు వేదికలో నిర్వహిస్తున్నట్లు సోనాల మండల సాధన కమిటీ సభ్యులు పేర్కొన్నారు. సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు, సోనాల గ్రామానికి సంబంధించిన మాజీ ఎంపీ టీసీలు,సర్పంచ్‌లు, ప్రముఖులు హాజరు కావాలని కోరారు.

మూత్రశాలలు లేక ప్రయాణికులకు ఇబ్బందులు

లోకేశ్వరం, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో పాత బస్టాండ్, కొత్త బస్టాండ్ ఈ రెండు బస్టాండ్‌లలో ఎప్పుడు రద్దీగా ఉండే ప్రదేశాలలో మూత్రశాలలు ఉన్నప్పటికీ నిరుపయో గంగా మూత్రశాలలు దర్శనమిస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. అటు ప్రయాణికులు ఇటు వ్యాపారస్తులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా లోకేశ్వరం మండల కేంద్రంలో పాత బస్టాం డ్, కొత్త బస్టాండ్‌లో మూత్రశాలలను ఉపయోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

సీఆర్టీల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

● టీఏవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసంసచిన్

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న సీఆర్టీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని టీఏ వీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూసంసచిన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యా ర్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్న సీఆర్టీల వేతనాలు ఇప్ప టివరకు విడుదల చేయక పోవడం సిగ్గుచేటన్నారు. తక్షణమే 5 నెలల వేతనాలు విడుదల చేయాలన్నారు. వేతనాలు రాక కుటుంబ పోషణ; ఇతర ఆర్థిక సమస్యలు వారిని వేదిస్తున్నాయని తెలిపారు. ఐటీడీఏ పీఓ ప్రత్యేక చొరవ చూపించి సీఆర్టీల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు.

హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి):ప్రజల మనోభావాలకు అను గుణంగా పాలన సాగించే ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని సీపీఐ రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో పట్ట ణ విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26న నిర్వహించే పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావ దినో త్సవంపై చర్చించి గ్రామ గ్రామాన పార్టీజెండాలను ఎగుర వేయాలని సూచిం చారు. అనంతరం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కళవేణి శంకర్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా మనోభావాలకు వ్యతిరేకంగా పాలన సాగిం చడంతో ప్రజలు ఓడించి కాంగ్రెస్‌కు పట్టం కట్టారన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం అవుతున్న ఇచ్చిన వాగ్ధానాలను సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. అదే విధంగా పార్టీ డిసెంబర్ 26న వంద సంవత్సరాలు పూర్తి చేసు కోబోతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్రసమితి సభ్యులు విలాస్, ముడుపు నళినిరెడ్డి, నాయకులు దేవేందర్, అరుణ్‌కుమార్, కట్ట కిష్టయ్య తదితరులున్నారు.

కాంగ్రెస్ యూత్ నాయకులకు సన్మానం

నార్నూర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల ఆన్‌లైన్ ఓటింగ్ సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పరమేశ్వర్ కోలెటక్కర్ మహ్మద్‌ముబాసిర్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఆదివారం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ గజానంద్‌నాయక్ స్థానిక గాంధీచౌక్ దగ్గర వారిని శాలువాతో ఘణంగా సన్మానించారు. సంబంధిత అంశాలు పైన ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి చూపిన మార్గం యువత పయనిస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ప్రజల్లో తీసుకోవెలే బాధ్యత యువజన కాంగ్రెస్ పై ఉన్నది. కార్యక్రమంలో డాక్టర్ షేక్‌సత్తార్, మండల అధ్యక్షుడు దేవ్‌రావులోకండే కరీంఖాన్, దాదేఅల్లిషేక్ దస్తగిరి,కాంతారావు, దుర్గేషేక్ అహమద్‌నరహరి, దిగంబర్ మహ్మద్ కురిసె తదితరులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

ఉమ్మడి జిల్లా మార్కెటింగ్ ఉద్యోగుల కమిటీ ఎన్నిక


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న నాయకులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 08 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఉమ్మడి జిల్లా ఉద్యోగుల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఆదిలాబాద్‌లోని సెంట్రల్ గార్డెన్‌లో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా సయ్యద్ ఆజామలీ, ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్‌తోపాటు పలువురిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎన్నికల అధికారి టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అశోక్ నియమాక పత్రాలు అందజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్, రాష్ట్ర నాయకులు తిర్మల్ రెడ్డి, తాలూకా కార్యదర్శి అరుణ్ కుమార్, మార్కెటింగ్, ఉమ్మడి జిల్లా ద్యోగులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

బోథ్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ పాఠశా లలలో చదువుతున్న విద్యార్థులు కాగజ్‌నగర్‌లో నిర్వహించిన జాతీ యస్థాయి కరాటే పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మండలంలోని పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల ఆయా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరుస్తున్నారు. కాగా పోటీలలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి విద్యార్థులు పాల్గొన్నారు..

పంటలకు అడవి పందుల బెడద

● ఆందోళనలో రైతన్నలు


పందులు ధ్వంసం చేసిన పంట

ఇంద్రవెలి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో అడవి పం దులు చేతికందిన పత్తి, కంది పంటలను అడ విపందులు పాడు చేస్తున్నాయని రైతులు ఆం దోళన చెందుతున్నారు. అడవి పందుల బెడద నుంచి తమ పంట పొలాలను కాపాడు కోవడానికి రైతులు రాత్రి సమయాల్లో కాపు కాస్తున్నారు. అయినప్పటికీ అడవిపందులు అర్ధరాత్రి గుంపులు గుంపులుగా వచ్చి పంటను ధ్వంసం చేసి పోతున్నాయి. మండలంలోని పలు గ్రామాల్లో అడవి, గుట్ట ప్రాంతాలకు దగ్గరగా ఉండడంతో అడవి పందుల బెడద ఎక్కువగా ఉంది. అర్ధరాత్రి వేళ గుంపులు, గుంపులుగా పందులు పంటలపై దాడికి పాల్పడిధ్వంసం చేస్తున్నాయి. దీంతో పంటలకు నష్టం వాటిల్లుతుంది. పంటలు చేతికి వచ్చే సమయంలో అడవి పందులు గుంపులుగా దాడి చేసి ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వడ్ గాం గ్రామానికి చెందిన రైతు కనక తుల సిరామ్ తన పొలంలో పత్తి పంటను ధ్వంసం చేశాయని, అడవి పందుల బెడద నుంచి తమకు రక్షణ కల్పించాలని రైతులు కోరు తున్నారు.

శిథిలావస్థలో తహసీల్ కార్యాలయం

● నిజాం కాలంనాటి నిర్మాణం
● నేటికీ కొత్త భవనానికి నోచుకోని వైనం
● నియోజకవర్గ కేంద్రమైనా తప్పని తిప్పలు
● పేరుకుపోతున్న సమస్యలు

ముథోల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. పైకప్పు పెచ్చులు ఊడిపోతుండడంతో ఇనుప ఊచలు బయటకు తేలి భయపెడుతున్నాయి. గోడలు, స్తంభాలకు పగుళ్లు ఏర్పడి ఎక్కడికక్కడ ఊడుతున్నాయి. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బందితో పాటు పనులనిమిత్తం వచ్చే స్థానికులు సైతం ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని బెంబేలెత్తుతున్నారు. కార్యాలయం భవన జీవిత కాలం ముగిసినా ఇంకా అందులోనే కొనసాగించడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. నిజాం కాలంలో సుమారు 1920 సంవత్సరంలో ఈ కార్యాలయ భవనం నిర్మించారని ముథోల్‌లోని వయోవృద్ధులు పేర్కొంటున్నారు. ఈ భవనం వంద ఏళ్లు కావస్తుందని ఇదే భవనంలో తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఎస్‌టీవో కార్యాలయం (ఉపకోశాధికారి కార్యాలయం)లు కొనసాగుతున్నాయని, తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరింది. భవనం స్లాబ్ పెచ్చులు ఊడటమే కాకుండా వానొస్తే ఉరుస్తోంది. దీంతో కార్యాలయ ఉద్యోగులు బిక్కు బిక్కుమంటూ విధులకు హాజరవుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలా కార్యాలయం మొత్తం తడిసి ముద్దవుతుంది. సుమారు వంద ఏళ్ల పాత భవనం కావడంతో శిథిలావస్థకు చేరింది. ఉద్యోగులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. తహసీల్దార్ గదితో పాటు అన్ని గదులు దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో అన్ని గదుల పైకప్పు వెంబడి వర్షం నీరు ఊరుస్తుందని, ఏ సమయంలో ఎక్కడి నుంచి పైకప్పు పెచ్చులు ఊడుతాయోనని భయపడుతున్నారు. మరమ్మతులు చేయించినా భవనం నిలవదని ఈ కార్యాలయం భవనం కాలం చెల్లిందని గ్రామస్తులు, అధికారులు సైతం పేర్కొంటున్నారు. నియోజకవర్గ కేంద్రం కావడంతో పనినిమిత్తం కార్యాలయానికి అనునిత్యం ప్రజలు వస్తుంటారు. విశాలమైన స్థలం ఉంది. కానీ ప్రభుత్వం ఎందుకు నూతన భవన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం లేదన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. పేరుకే నియోజకవర్గ కేంద్రం అన్ని సమస్యలేనని, ప్రధాన కార్యాలయం నూతన భవన నిర్మాణానికి నోచుకోవడం లేదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి నియోజకవర్గ కేంద్రమైన ముథోల్ తహసీల్దార్ కార్యాలయానికి నూతన భవనం ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.


శిథిలావస్థకు చేరిన ముథోల్ తహసీల్దార్ కార్యాలయం


అధ్వానంగా తయారైన పైకప్పు

ఘనంగా అయ్యప్ప పడిపూజ


పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప స్వాములు

కుంటాల, డిసెంబరు, 8 : (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కల్లూరు వాసవి కళాశాలలో ఆదివారం అయ్యప్ప పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ ఎస్.ఆచార్య ఆత్రేయ (అంబర్‌పేట్) కరక మలములతో వాసవీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజ కార్యక్రమానికి మండలం నలుమూలల నుంచే కాకుండా పక్క మండలాలు, భైంసా నిర్మల్ నుంచి అయ్యప్పస్వాములు అధికంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణపతి, అయ్యప్పస్వామి, సుబ్రహ్మణ్య స్వాములకు అభిషేకం, అర్చన నిర్వహించి 18 మెట్లకు స్వాములు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. వాసవీ విద్యాసంస్థల అధినేత శ్రీనివాస్, లోలం శ్యాంసుందర్, ప్రిన్సిపల్‌లు సాయిలు, శ్రీనివాస్ పాటు విద్యాసంస్థల యాజమాన్యం, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

వరి కొయ్యలకు నిప్పు... భూసారానికి ముప్పు

● కలియ దున్నితేనే లాభమంటున్న అధికారులు


వరి కొయ్యలకు నిప్పుపెట్టిన రైతులు

దిలావర్‌పూర్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : రైతులు ప్రస్తుతం వరి కోతలతో బిజీగా ఉన్నారు. మరోవైపు ఇప్పటికే వరి కోసిన కొందరు రైతులు యాసంగి సాగుకు సిద్ధమవుతున్నారు. అయితే పొలంలో వరి కోసిన రైతులు మిగిలిన వరి కొయ్యలతో పాటు గడ్డికి నిప్పు పెట్టి కాల్చి వేయడం చేస్తుంటారు. దీని వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. నిప్పు పెట్టడం వల్ల భూమికి మేలు చేసే మిత్ర పురుగులు, సూక్ష్మ జీవులు చనిపోతాయి. అలా కాకుండా పొలంలోనే వరి కొయ్యలను కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారి భూసారం పెరిగేందుకు అవకాశం ఉందని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక పేర్కొన్నారు.

పొలాల్లో పంట అవశేషాలు కాల్చితే తీవ్ర నష్టం...

పంట పొలాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పంటల అవశేషాలు కాల్చితే భూమి ఇరవై ఏళ్లల్లో పొందిన పోషకాలను కోల్పోయి నిస్సారంగా మారి తిరిగి దిగుబడులు తగ్గిపోయే ప్రమాదముంది. అలా కాకుండా రోటవేటర్‌తో దున్నడం వల్ల పంటల అవశేషాలు చిన్న చిన్న ముక్కలుగా మారి మట్టిలో కూరుకుపోతాయి. సూపర్ ఫాస్పెట్ చల్లి దున్నితే వ్యర్థాన్ని కంపోస్ట్‌గా మార్చి భూమి సారవంతమవుతుంది.

నిప్పు పేడితే అనర్థాలు...

వాతావరణ కాలుష్యం పెరగడంతో పాటు పంట దిగుబడి పెంచే సూక్ష్మ జీవులు చనిపోతాయి. వరి కొయ్యల్లో ఉండే నత్రజని, భాస్వరం, పొటాషియం మంటల్లో మాడిపోయి పనికి రాకుండా పోతాయి. ఖనిజ లవణాలు దెబ్బతిని మళ్లీ దిగుబడి కోసం క్రిమిసంహారక, ఇతర పోషకాలున్న మందులను వాడాల్సి ఉంటుంది. దీంతో పెట్టుబడి ఎక్కువవుతుంది. పొలాల్లో తిరుగుతూ రైతులకు సహాయపడే పాములు, తొండలు, తదితర జీవరాశులు చనిపోతాయి. గట్లపై ఉన్న చెట్లు కాలిపోతాయి. దీంతో గట్లు బలహీనమవుతాయి.

కలియ దున్నితే ఎంతో లాభం...

వరి కొయ్యలను పొలంలోనే కలియ దున్నితే సేంద్రియ ఎరువుగా మారి పంట దిగుబడులు పెరిగేందుకు దోహదపడుతుంది. దున్నేటప్పుడు సూపర్ ఫాస్పెట్ చల్లితే అవశేషాలు రెండు, మూడు వారాల్లో మురిగి పోషకాలుగా మారుతాయి. అలాగే కలియ దున్నడం వల్ల వరి మొదళ్లలో ఉన్న పోషకాలు నేలలో కలిసి పోతాయి. ఎకరాకు ఒక టన్ను ఎరువు తయారవుతుంది. మొక్కలకు రెండు శాతం నత్రజని, నాలుగు శాతం ఫాస్పరస్ అదనంగా లభిస్తుంది. జింక్, మాంగనీస్, ఇనుము వంటి సూక్ష్మ దాతువులు పెరిగి పంటలకు మేలు చేస్తాయి. నేలలో కరగని మూలకాలను అనుకూలంగా మార్చుతుంది. దీనివల్ల నీటి నిల్వ పెరుగుతుంది.

కలియ దున్నడం లాభదాయకం...

● వి. మౌనిక, ఏఈవో,
బన్సపల్లి క్లస్టర్, దిలావర్‌పూర్



ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, మొక్కజొన్న, పత్తి చేతికొచ్చిన తర్వాత పంట పొలాల్లో మిగిలిన వాటి అవశేషాలను కాల్చడం వల్ల భూసారం దెబ్బతిం టుంది. అలాగే కాకుండా కలియ దున్నడం వల్ల భూసారం పెరిగి పంట దిగుబడులు పెరిగేందుకు అకాశాలున్నాయి. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. అందుకోసం తగిన చర్యలు తీసుకుంటాము.

తాంసిలో నిరుపయోగంగా సీసీ కెమెరాలు



గ్రామ పంచాయితీలో నిరుపయోగంగా ఉన్న పరికరాలు,


స్తంభాలకు దర్శనమిస్తున్న సీసీ కెమెరాలు

తాంసి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నిత్యం ప్రచారాలు వినిపిస్తాయి. ఇందుకు గ్రామస్తులు, ఉద్యోగులు, యువకులు కూడా తమ సహకారాలను అందిస్తూ వారి వారి గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. కానీ ఈ సీసీ కెమెరాలు మాత్రం మూడు నెలల ముచ్చటగానే మారుతున్నాయి అనడంలో ఎలాంటి సందేహాలు లేవని చెప్పవచ్చు. ఎందుకంటే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నప్పుడు ఉన్న ఆసక్తి వాటిని ఉపయోగించడంలో మాత్రం కనిపించడం లేదనే వాదనలున్నాయి. చాలా గ్రామాలలో నిరుపయోగంగా ఉన్నా పట్టించుకునే వారే కరువయ్యారు. వేలు కాదు వందలు కాదు లక్షలు పెట్టి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే వాటిని పట్టించుకునే వారి కరువయ్యారని పలువురు అంటున్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే దొంగతనాల నియంత్రణతో పాటు గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తే క్షణాల్లో గుర్తించవచ్చనే ఆలోచన బాగానే ఉంది. కానీ వాటిని ఏర్పాటు చేసినప్పటికీ అవి నిరుపయోగంగా మారి నెలలు గడుస్తున్నా వాటిని పట్టించుకోకపోవడంతో అవి పనికి రాకుండా పోతున్నాయి. సీసీ కెమెరాల ఉపయోగం విషయంలో పోలీసులు గాని, అధికారులు గాని, ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. తాంసి మండల కేంద్రంలో గత రెండు సంవత్సరాల క్రితం గ్రామస్తుల కోరిక మేరకు ఓ వైద్యుడు తన సొంత డబ్బులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. రెండు, మూడునెలలు ఈ కెమెరాలు బాగానే పని చేశాయి. మండల కేంద్రమైన తాంసిలో గత కొన్ని నెలల క్రితం కొత్త స్తంభాలు వేయడంతో ఆ కెమెరాలను పక్కన పెట్టారు. తిరిగి వాటిని ఆ స్తంభాలకు ఏర్పాటు

● నిధులు వృథా
● జిల్లా ఎస్పీ ఆదేశించినా కదలని యంత్రాంగం

చేయడంలో ఎవరు పట్టించుకోవడం లేదు. దీంతో సుమారు గ్రామంలో 12 సీసీ కెమెరాలు నిరుప యోగంగా మారాయని గ్రామస్తులు అంటున్నారు. దీంతో గ్రామంలోకి కొత్త వ్యక్తులు ఎవరు వస్తు న్నారు? ఎవరు పోతున్నారు తెలియడం లేదు. దొంగతనాలు కనుక జరిగితే దొంగలు ఎవరన్న విషయం కూడా అంతు పట్టకుండా పోయే ప్రమా దం నెలకొంది. ఈ విషయంలో పోలీసులు స్పందించాలని పలువురు కోరుతున్నారు. సీసీ కెమెరాలకు సంబంధించిన పూర్తి పరికరాలను స్థానిక గ్రామపంచాయతీలో భద్రపరిచారు. ఇకనైనా సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులతో పాటు పలువురు కోరుతున్నారు.

● జిల్లా ఎస్పీ ఆదేశించినా..

ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయా లని జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల తాంసి పోలీస్‌స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీసీ కెమెరాల పనితీరుపై ఎస్పీ పర్యవేక్షించారు. వెంటనే నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలు బాగుచేయాలని పోలీసులకు ఆదేశాలు కూడా జారీ చేశారు. కానీ ఆదేశాలు ఇంకా అమలు కావడం లేదని పలువురు అంటున్నారు.

● ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియడం లేదు

ప్రతి వీధిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్న సదుద్దేశంతో రెండేళ్ల క్రితం తాంసిలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు . కానీ అవి ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. వెంటనే సీసీ కెమెరాలు బాగుచేసి పని చేసేలా చర్యలు తీసుకోవాలి.

● చిలుకూరి స్వామిరెడ్డి, తాంసి

● భయం భయంగా ఉంది

గ్రామానికి ఎప్పుడూ ఎవరు వస్తున్నారో తెలియడం లేదు. ఎవరినైనా మీరు ఎవరిని అడిగితే మీకెందుకు అనే సమాధానం వస్తుంది. సీసీ కెమెరాలు ఉండి కూడా నిరుపయోగంగా ఉండటం బాధగా ఉంది. నిత్యం వందలాదిమంది ఎవరెవరో వస్తూ పోతుంటారు. ఇకనైనా అధికారులు కాని, గ్రామస్తులు కాని సీసీ కెమెరాలు బాగు చేయాలి.

-పి. రమేష్ రెడ్డి గ్రామస్తుడు

రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్‌టీసీ చర్యలు


కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఆర్‌టీసీ అధికారులు

భైంసా, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రోజురోజుకు అధికమవుతున్న పొగమంచు బెడద కారణంగా ఎదరయ్యే రోడ్డు ప్రమాదాల నివారణకు ఆర్‌టీసీ అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా అక్కడక్కడ రోడ్డు ప్రమాద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్‌టీసీ సంస్థ అధికారులు పొగమంచు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై బస్సు డ్రైవర్లకు అవగాహన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే పొగమంచు కమ్ముకున్న సమయంలో ప్రమాదాల నివారణకు అనుసరించాల్సిన పద్ధతులను తెలిపే సూచన పత్రాలను ముద్రించి సంస్థ డ్రైవర్లకు అందచేస్తున్నారు. రెండు రోజులుగా భైంసా బస్సు డిపోలో అధికారులు డ్రైవర్లకు అప్రమత్త చర్యలపై అవగాహన కల్పిస్తూ సూచన పత్రాలను పంపిణీ చేస్తున్నారు.

కమ్మిన పొగమంచు


మండలకేంద్రంలో కమ్ముకున్న దట్టమైన పొగమంచు


బజార్‌హత్నూర్, డిసెంబర్ (ఆంధ్రజ్యోతి) 08: మండల పరిధిలో ఉదయం సమయంలో అధిక మొత్తంలో పొగమంచు కురవడంతో రోడ్డుపై వెళ్ళే వాహణచోదకులు చాలా ఇబ్బందులు పడ్డారు. ఉద యం సమయంలో కూడా లైట్లు వేసుకుని నెమ్మదిగ వెళ్ళాల్సి వస్తుందని తెలిపారు. కనీసం మూడు మీటర్ల దూరంలో వస్తున్న వ్యక్తి కాని, వాహనాలు కూడా గుర్తించలేనంత పెద్ద మొత్తంలో పొగమంచు కురవడంతో తొగరిపూత, ఖాత పూర్తిగా రాలిపోతోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గుతుందేమోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఎనిమిదేళ్లుగా మొండి గోడలే

● పూర్తికాని అదనపు తరగతి గదులు
● పల్సి జడ్పీహైస్కూల్ విద్యార్థులకు తప్పని ఇబ్బందులు
● త్వరలోనే చర్యలు తీసుకుంటామంటున్న ఉన్నతాధికారులు


పల్సిలో అర్థాంతరంగా నిలిచి పోయిన అదనపు తరగతి గదులు

కుభీర్, డిసెంబరు 8(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పల్సి జడ్పీ హైస్కూల్‌లో అదనపు భవన నిర్మాణం ప్రారంభించి ఎనిమిదేళ్లు గడిచినా నేటికీ పూర్తి కాలేదు. మొండి నిర్మాణాలతో దర్శనమిస్తోంది. రాజీవ్ విద్యా మిషన్ పథకం కింద సుమారు రూ. 28.34 లక్షల వ్యయంతో గత నాలుగు సంవత్సరాల క్రితం చేపట్టిన అదనపు తరగతి గదుల నిర్మాణం నిధులు సరిపోకపోవడంతో నిలిచిపోయింది. నిర్మాణం ప్రారంభమయ్యాక సంబంధిత గుత్తెదారుకు నిధులు సక్రమంగా మంజూరుకాకపోవడం మూలంగా పనులు నిలిచిపోయాయి. సంబంధిత కాంట్రాక్టరుకు కొంతమేర నిధులు చెల్లించి ఆ శాఖ అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇక నిధుల్లేవని చెప్పడంతో భవన నిర్మాణాన్ని పిల్లర్ల దశలోనే గత ఎనిమిది సంవత్సరాల క్రిందట నిలిపివేశారు. ఈ భవనాన్ని పూర్తి చేసేందుకు అధికారులు చొరవ చూపడం లేదని విమర్శలు వస్తున్నాయి. నిధులు లేవని కాలయాపన చేస్తున్నారు. నిర్మాణం పూర్తి చేయాలని అధికారులు కోరినా నిధులు మంజూరుకావడంలేదు. ఈ విషయమై సంబంధిత అధికారులకు వివరణ కోరగ గత తొమ్మిది సంవత్సరాల క్రితం అదనపు గదుల నిర్మాణానికి ఆర్ఎంఎస్ ద్వారా మంజూరైన నిధులతో పూర్తిచేసేందుకు గుత్తెదారులు ముందుకు రావడం లేదు. ఇప్పుడు ధరలు అమాంతంగా పెరిగిపోయాయి. ప్రస్తుతం ధరలకు అనుగుణంగా టెండర్లు వేసి నిధులు మంజూరు చేస్తే గుత్తెదారులు ముందుకు వచ్చే అవకాశం ఉంది. పాత టెండర్ల ప్రకారం పనులు పూర్తిచేయాలంటే కుదరడం లేదు. మన ఊరు - మన బడి పథకం కింద పాఠశాల అదనపు గదులకు నిధులు మంజూరయిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో పనులు సాగలేదు. దీంతో అదనపు గదులు నిర్మించక పోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరలో పనులను పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం వరకు అదనపు గదులను నిర్మించి విద్యార్థులకు వసతులు కల్పిస్తామని సంబంధిత అధికారి తెలిపారు.



తాంసి విద్యార్థుల ప్రతిభ

తాంసి, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక మేళాలో తాంసి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదివారం జిల్లాస్థాయి అధికారులు బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో కార్తీక్, మణిచరణ్‌లు తయారు చేసిన రైతు ఉప యుక్త సాధనం తయారీకి జిల్లాస్థాయిలో మూడో బహుమతి అందుకున్నారు. ప్రభుత్వ పాఠశాల నుంచి మంచి మెలకువలు సాధిస్తున్న విద్యార్థులను మండల వాసులు అభినందిస్తున్నారు.



ఇందిరా స్వశక్తితో మహిళలకు చేయూత

- కోళ్ల పరిశ్రమ ఏర్పాటుకు ప్రోత్సాహం
- క్యాంటీన్ల ఏర్పాటుకు గత సెప్టెంబర్‌లో ఇన్‌చార్జీ మంత్రి సీతక్కతో ప్రారంభం
- మహిళా సంఘాలకు ఊతం కానున్న పథకం

ఉట్నూర్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): మహిళలను మహారాణులుగా చేస్తామని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఆ ప్రకటనలకు అనుగుణంగా జిల్లా అధికారులు కార్యాచరణ అమలు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాజార్షిషా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సాయన్నల ఆధ్వర్యంలో మహిళల కోసం కార్యక్రమాలు అందుబాటులోకి తెస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళ స్వశక్తి పథకం కింద క్యాంటీన్లు, కోళ్ల ఫారాలు ఏర్పాటుకు శ్రీ కారం చుట్టారు. జిల్లాలో ఆదిలాబాద్, బోథ్ పొచ్చెర, ఇచ్చోడ, ఉట్నూర్‌లలో నాలుగు చోట్ల మహిళ స్వశక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని భావించగా ఇప్పటివరకు కేవలం రెండు మాత్రమే ఉట్నూర్, బోథ్, పొచ్చెరలలో ఏర్పాటు చేశారు. దశాబ్దాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఇందిరాక్రాంతి పథం ద్వారా మహిళ సంఘాలను ఏర్పాటు చేసి గ్రామ సంఘాలు మండల సమాఖ్యలు, జిల్లా సమఖ్యలు, ఏర్పాటు చేసి గ్రామైక్య సంఘాల ద్వారా మహిళలను అభివృద్ధి చేయాలని భావించారు. నాటి నుంచి నేటి వరకు మహిళల సమగ్ర అభివృద్ధి కోసం కార్యచరణ జరుగుతున్న ఆశించిన ఫలితాలు కొందరికి పరిమితం అయ్యాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రవేశ పెట్టిన ఇందిరా స్వశక్తి పథకం కూడా అన్ని ప్రాంతాలలో విస్తరించి మహిళ సంఘాలకు చేయూత ఇవ్వాలని పరిశీలకులు కోరుతున్నారు.



మహిళా క్యాంటిన్‌లో దోస వేస్తున్న మహిళ

కోళ్ల వ్యాపారంలో గిరిజన మహిళలు

ఉట్నూర్ మండలంలోని గిరిజన మహిళలను గుర్తించి ఐటీడీఏ అధికారులు ఇందిరా మహిళ శక్తి కోళ్ల ఫారం లను ఏర్పాటుకు పూనుకున్నారు. కోళ్ల పెంపకం విక్రయం ద్వారా ఆదాయం వస్తుందని గిరిజన మహిళలు పేర్కొం టున్నారు. ఉట్నూర్ మండలంలోని రామలింగంపేటకు చెందిన నైకపు తెగ గిరిజన మహిళలతో పాటు కోలాంకూడాకు చెందిన కోలాంపీవీటీజీ గిరిజన మహిళలతో ఐటీడీఏ అధికారులు ఉట్నూర్ మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో రెండు కోళ్ల ఫారంలను ఏర్పాటు చేయించారు. ఐటీడీఏ, డీఆర్‌డీఏ అధికారుల చొరవతో పౌల్ట్రీ ఫారాలు నిర్వహిస్తున్నామని గిరిజన మహిళలు పేర్కొంటున్నారు. రామలింగంపేటకు చెందిన మూతి పోశవ్వ ఆధ్వర్యంలో నలుగురు సభ్యులు, కోలాంగూడ చెందిన కొడప భీంబాయి ఆధ్వర్యంలో నలు గురు సభ్యులు కోడిపిల్లల పెంపకం చేపట్టారు. ఐకేపీ అధికారుల చొరవతో బ్యాంక్ అధికారులు ఒక్కొక్క గ్రూపు నకు రూ.290లక్షల బ్యాంకు రుణం అందించారు. రామలి ంగంపేట సభ్యులు మొదట 750 కోడి పిల్లలు తెచ్చి 40 రోజుల పాటు వాటి ఆలనా పాలన చూసి పెంచడంతో ఒక్కో కోడి 750 గ్రాములు అయ్యాక వాటిని విక్రయించడం ద్వారా తమ గ్రూపుకు రూ.34వేలు ఆదాయం రావడంతో ఒక్కొక్కరు రూ.8500 వంతున పంచుకున్నారు. అంతటితో ఆగకుండా మరోసారి రూ.35వేల బ్యాంకు డీడీ తీసి నేరుగా వెళ్లి వెయ్యి కోడి పిల్లలను కొనుగోలు చేసుకున్నారు. కోలాం గిరిజన మహిళల సైతం 1000 కోడి పిల్లలు కొనుగోలు చేసుకుని తీసుకువచ్చి అధికారు లు కేటాయించిన పౌల్ట్రీ ఫారంలో పిల్లలను షెడ్డులలో పెంచుతున్నారు. వాటికి కావాల్సిన దాన కూడా అందుబాటులో ఉంచుకున్నారు.



ఉట్నూర్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కోడి పిల్లల పెంపక కేంద్రం

ఇందిరా మహిళ స్వశక్తి క్యాంటీన్ ఏర్పాటు

ఉట్నూర్ మండల కేంద్రానికి చెందిన మహిళ సంఘాలు మహిళలను నలుగురిని గుర్తించి అధికారులు ఇందిరా మహిళ స్వశక్తి క్యాంటీన్‌ను ఏర్పాటు చేయించారు. నలుగురు మహిళలకు ముందుగా రాష్ట్ర రాజధానికి భోజనం, టిఫిన్లు ఎలా తయారు చేయాలి, వినియోగదారులను ఎలా ఆకట్టుకోవాలి అన్న అంశాల పై వారం రోజుల పాటు శిక్షణ ఇప్పించారు. అనంతరం రెండు నెలల కింద రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేతుల మీదుగా గత సెప్టెంబర్ మాసంలో క్యాంటీన్‌తో పాటు కోళ్ల ఫారంను ప్రారంభించారు. నలుగు రు మహిళలు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని భవనంలో మహిళ గ్రూపుకు రూ.2లక్షల రుణం అందించి క్యాంటీన్ మంజూరు చేయడంతో క్యాంటీన్ నిర్వహిస్తూ మహిళలు లాభాలు గడిస్తున్నారు. ఉదయం సాయంత్రం టిఫిన్లు, మధ్యాహ్నం రాత్రి భోజనం క్యాంటీన్లో విక్రయించడడంతో వినియోగదారులు విద్యార్థులు ఉద్యోగులు అక్కడికి చేరుకొని కావాల్సినవి తింటున్నారు. ఇదే తరహాలో మహిళ స్వయం అభివృద్ధి కోసం అధికారులు ఇంకా కృషి చేయాలని పరిశీలకులు అంటున్నారు.

అధికారుల చొరవ బాగుంది



- మూతి పోశవ్వ, తుసలిమాత గ్రామైక్య సంఘం, రామ్‌లింగంపేట

అధికారులు చొరవ చూయించి తమకు శిక్షణ ఇవ్వడంతో పాటు కోడి పిల్లలు ఇప్పించడంతో వాటిని పెంచుతూ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాం. పౌల్ట్రీ ఫార్మ్ నిర్వహణతో తమకు ఆదాయం గిట్టుబాటు అవుతుంది.

ఆనందంగా ఉంది



- కొడప భీమ్‌బాయి, భీందేవ్ మహిళా సంఘం, కోలాంగూడ

అధికారులు ప్రోత్సహించి కోళ్ల ఫారం ఏర్పాటు చేయించడంతో పాటు కోడి పిల్లలను అందించడంతో పౌల్ట్రీ ఫారం నిర్వహిస్తున్నాం. ఐదుగురు సభ్యులు కలిసి పౌల్ట్రీ ఫారం నిర్వహిస్తూ జీవనోపాధి పొందాలని భావిస్తున్నాం. 40 రోజుల అనంతరం కోళ్లను అధికారులు చూయించిన మార్కెట్లో విక్రయిస్తాం.

బ్యాంకు రుణాలతో చేయూత



- అనిల్, ఐకేపీ ఏపీఎం, ఉట్నూర్

నాలుగు మాసాల క్రితం ఉట్నూర్ మండలంలోని ఇందిరా క్రాంతి పథకం స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా స్వశక్తి పథకం శిక్షణ చ్చాం. బ్యాంకుల ద్వారా రుణాలులో నుంచి స్వశక్తి క్యాంటీన్, కోళ్ల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా మహిళలు ఆదాయం పొందుతున్నారు.

కొనసాగుతున్న సీఎం కప్ పోటీలు



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ టోర్నమెంట్ పోటీలు రెండో రోజూ కొనసాగాయి. ఇందులో భాగంగా బోథ్ మండలం మర్లపెల్లి, బేల మండలంలోని పలు గ్రామాల్లో సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సాహకాలు అందిస్తూ విద్యార్థులు ప్రపంచ స్థాయికి చేరే విధంగా చేయాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులు గ్రామానికి మంచి పేరు ప్రతిష్ఠలు తేవాలని సూచించారు. ఇందులో ఎంపీడీఓలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- విశ్రాంత లేబర్ అధికారి జగదీశ్‌రెడ్డి

ఆదిలాబాద్‌అర్బన్, డిసెంబరు8 (ఆంధ్రజ్యోతి): కార్మిక శాఖ ద్వారా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు పథకాలను పెంచి ఇవ్వాలని విశ్రాంత లేబర్ అధికారి జగదీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం కార్మికులతో కలిసి ఆదివారం అంబేద్కర్ చౌక్‌లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఆయన వివరించారు. ఈ సందర్భంగా విశ్రాంత కార్మిక శాఖ అధికారి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా సంక్షేమ పథకాలను పెంచక పోవడంతో కార్మికులు నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల్లో పని చేసే కార్మికులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే..

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వే కొనసాగుతుందని అనిమానితులు పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా కుష్టు నివారణ అధికారి డాక్టర్ గజానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలో ఆయా కాలనీల్లో కొనసాగుతున్న లెప్రసి గుర్తింపు సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో భాగంగా సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో భాగంగా కుటుంబ సభ్యులందరిని తప్పనిసరిగా పరీక్షించాలని సిబ్బందికి సూచించారు. అనిమానితులను తమ తమ పీహెచ్‌సీలకు రిఫర్ చేయాలన్నారు. 2027 నాటికి భారత దేశాన్ని కుష్టు రహిత తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. అందులో భాగంగానే ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంటి వచ్చే ఆశా కార్యకర్తలకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ అధికారులు వామన్‌రావ్, రమేష్, సీఓలు రణిత, నవీన్, ఏఎన్‌ఎంలు హరిత, లత, ఆశా కార్యకర్తలు అర్చన, లక్ష్మి, స్వరూప పాల్గొన్నారు.

సహపంక్తి భోజనాలతో వినూత్న నిరసన..

- సమగ్ర ఉద్యోగుల నిరసనకు బీజేపీ మద్దతు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులు 18 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహించారని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసిని రెడ్డి ఆరోపించారు. సమస్య పరిష్కారం కోసం ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఎన్టీఆర్ చౌక్‌లో సడక్ పే ఖానా రెగ్యులర్ హోన నినాదంతో సహపంక్తి భోజనాలు చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. వీరికి నిరసనకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాము అధికారం వస్తే ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని చెప్పిన సీఎం ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా తక్కువ వేతనాలతో మహిళాలు కూడా ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల రవీందర్, పార్థసారథి, దేవదర్శన్, ప్రకాష్, ప్రియాంక, రాజన్న, శ్రీకాంత్, భోజన్న పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌లో భూ వివాదం

- స్థలంపై ఇరువర్గాల వాగ్వాదం..

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని తంతోలి వైపు వెళ్లే రహదారిలో డబ్ల్యూ కన్వెక్షన్ ఫంక్షన్ హాలు పక్కన భూవివాదం నెలకొంది. ఇరు వర్గాలకు చెందిన వారు ఇది తమ భూమి అంటే తమ భూమి అంటూ పరస్పరం వాగ్వాదానికి దిగడంతో స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. ఏకంగా ఒకవర్గం వారు జేసీబీతో వచ్చి లే అవుట్‌లోని బండరాళ్లను తొలగించే ప్రయత్నం చేయగా.. మరోవర్గం వారు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలను సముదాయించి అక్కడి నుంచి చెదరగొట్టారు.

30 ఏళ్ల కిందట ప్లాట్లు కొన్నాం..

ప్లాట్లు కొనుగోలు చేసిన వారు మాట్లాడుతూ.. దాదాపు 30 ఏళ్ల కిందట సర్వే నెంబర్ 68/35/2 లోని నిర్మలబాయికి చెందిన పదెకరాల పట్టా భూమిని కొనుగోలు చేసి లేఅవుట్ వేసి సుమారు 135 ప్లాట్లు అమ్మకం చేపట్టారన్నారు. పైసా కూడబెట్టుకుని ప్లాట్లను కొనుగోలు చేశామని, ఇప్పుడేమో ఆ భూమి తమదేనంటూ కొందరు ఆ స్థలానికి రావడం, తమ పట్ల దౌర్జన్యంగా ప్రవర్తించడం ఏమిటని వారంతా ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఇదే మాదిరిగా తమ ప్లాట్లను కబ్జా చేయడానికి చూశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ ఇప్పుడు వచ్చి ఏకంగా బండరాళ్లను తొలగించే ప్రయత్నం చేశారన్నారు. తనకు న్యాయం చేయాలని వారు కోరారు.



లే అవుట్ భూమిలో ఇరువర్గాలు


భూమి మాదే అంటూ మరో వర్గం..

ఇదిలా ఉంటే మరోవైపు ఆ భూమి తమదేనని, ఇరువై ఏళ్లుగా దాని కోసం పోరాటం చేస్తున్నామని మరోవర్గం వారు పేర్కొన్నారు. ప్లాట్లు కొనుగోలు చేయొద్దని చెప్పినా వినిపించుకోలేదని, ఇప్పుడేమో అనవసర రాద్ధాంతం చేస్తున్నారంటూ ఆరోపించారు. ఈ వివాదం కొలిక్కి రావాలంటే వాస్తవానికి ఈ భూమి ఎవరిదనేది సర్వే అధికారులు తేల్చి బాధితులకు తగిన న్యాయం చేయాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఈ భూవివాదం కాస్తా పోలీస్ స్టేషన్ వరకు వెళ్లడంతో స్థానికంగా కొంత చర్చనీయాంశంగా మారింది. దీనిపై రూరల్ ఎస్సై ముజాహిద్‌ను వివరణ కోరగా ఇరువర్గాల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చనిపోతున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ స్థాపించిన గురుకులాలను నిర్వీర్యం చేయడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాలను నిర్లక్ష్యం చేస్తుందని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్ మొయినొద్దీన్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గురుకులాల్లో అనేక సమస్యలున్నాయని తెలిపారు. ఉట్నూర్ మైనార్టీ గురుకులంలో విద్యార్థులు చర్మ వ్యాధులతో బాధపడుతున్నారన్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో సరైన సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సంవత్సరం కాలం సంబరాలు చేసుకోవడం కాదు, వసతి గృహాల్లో అధికారులు పర్యవేక్షిస్తే విద్యార్థుల సమస్యలు వారి దృష్టికి వస్తాయన్నారు. రాష్ట్రంలో 48 మంది వరకు విద్యార్థులు చనిపోయారని వారిగురించి ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. గురుకుల బాట ద్వారా గర్తించిన సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అప్పటికి పరిష్కారం కాకపోతే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. సమావేశంలో శివకుమార్, వాగ్మారే ప్రశాంత్, జెంగిలి ప్రశాంత్, సోయబ్, సలీం, ఆలం, రాజేష్, రఘు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఫరేజ్ మొయినోద్దీన్

విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడమే లక్ష్యం

- హాస్టల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలు ప్రతీరోజు పర్యవేక్షణ
- డీడీ వసంతరావు

బోథ్, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గిరిజన సంక్షేమ హాస్టల్లో పౌష్టికాహారం అందించేందుకు గాను ఐటీడీఏ ప్రాజెక్టు అధికార ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ హాస్టల్లో పాఠశాలలలో ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నామని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ వసంతరావు పేర్కొన్నారు హాస్టల్లో వసతుల కల్పన పరిశుభ్రమైన ఆహారం అందించే ఏర్పాటై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా నష్టపోవద్దన్న ఉద్దేశంతో ముందుచూపుగా ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫుడ్ సేఫ్టీ కమిటీలు ఉదయం పూట హాస్టల్లో విద్యార్థులకు వండేందుకు ఇచ్చే సరుకులను పరిశీలిస్తారన్నారు. అనంతరం పరిసరాలను పరిశీలించడంతో పాటు కిచెన్ రూమ్‌లో పరిశుభ్రతను పరిశీలిలిస్తున్నామన్నారు.



'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతున్న ఐటీడీఏ డీడీ వసంతరావు

ఫుడ్ సేఫ్టీ కమిటీలో ఉపాధ్యాయులు వార్డెన్ విద్యార్థులు ఉంటారని భోజనం వండిన తర్వాత కమిటీ సభ్యులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులు భోజనం చేస్తారన్నారు. హాస్టల్లో కొత్త మెనూ వచ్చిందని మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందించాల్సి ఉందన్నారు. పిల్లలకు వండే ఆహారంపైన శిక్షణ సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. తలపైన టోపీ ధరించి చేతులకు గ్లౌజులు పెట్టుకొని వంట చేయాల్సిన పరిస్థితి ఉంటుందన్నారు. తమ పరిధిలో ఉన్న 66 హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు ఇక హాస్టళ్లకు సరఫరా చేసి ఆహార పదార్థాల నాణ్యత విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నాసిరకమైన వస్తువులు సరఫరా కాకుండా ప్రతీ మూడు నెలలకు ఒక సారి టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హాస్టల్లో విద్యార్థులకు సెక్టర్లను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు

కమనీయం.. విఠల రుక్మాబాయి కల్యాణం



కుచలాపూర్ విఠల రుక్మాబాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తలమడుగు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తలమడుగు మండలంలోని కుచలాపూర్ గ్రామంలో గల విఠల రుక్మాబాయి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా కల్యాణాన్ని గ్రామస్తులు భక్తులు కమనీయంగా నిర్వహించారు. మూడు రోజులుగా విట్టల రుక్మాబాయి ఆలయంలో యజ్ఞ కార్యక్రమాలు వేద పండితుల ప్రవచనాలు భజన సంకీర్తనలు నిర్వహించారు. మహారాష్ట్రలోని పండరిపురం నుంచి వచ్చిన ప్రసాద్ మహారాజ్ అందించిన ప్రవచనాలు విట్టల రుక్మాబాయి జీవిత చరిత్ర, శ్రీకృష్ణుని జీవిత చరిత్ర, భగవద్గీత చరిత్ర తదితర ఆధ్యాత్మిక ప్రవచనాలు భక్తులకు అందించారు. అదే విధంగా ఆలయ వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలో. జాతర నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, పల్లకి ఊరేగింపు, భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్యాణం రాజేశ్వర్, మాజీ సర్పంచ్ దేవరావు, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్, తోట శ్రీనివాస్, తోట మహేందర్, రణవీర్, రమాకాంత్, విశాల్ పంతులు, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బలిరం జాదవ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తోట వెంకటేష్, పిడుగు అభిరామ్‌రెడ్డి, తోట ప్రమోద్, తోట చందు, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామి శోభాయాత్ర



పల్లకి సేవలో పాల్గొన్న మాలధారులు, భక్తులు

ఇచ్చోడ, డిసెంబరు 8, (ఆంధ్రజ్యోతి): హరిహర సుతుడు అయ్యప్పస్వామి.. ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అంటూ.. అయ్యప్ప మాలధారులు, భక్తుల శరణు ఘోషలతో పట్టణామంతా మార్మోగింది. శుక్రవారం హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పల్లకి శోభయాత్ర, ఆరట్టు కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప దేవాలయం నుంచి ప్రారంభమైన శోభయాత్ర మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కుమ్రంభీం, అంబేద్కర్ చౌరస్తా, శివాజీ చౌరస్తా, రెడ్డికాలనీ, మార్కెట్‌గల్లీ మీదుగా సాయిబాబా ఆలయానికి చేరుకుని తిరిగి అయ్యప్పస్వామి ఆలయం వరకు యాత్ర సాగింది. మాలధారులు పల్లకి సేవతో పాటు భజన సంకీర్తణలు చేసుకుంటు.. ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప అంటూ స్వామి శరణుఘోషలతో పట్టణామంతా డీజే చప్పుళ్ల మధ్య స్వామి పల్లకిని ఊరేగించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో కన్నే స్వామి, కత్తిస్వామి, గంటస్వామి, గదస్వామి, పేరుస్వాములు భజనతో పాటు నృత్యా లు చేశారు. అనంతరం ఆలయ అవరణలో అన్నధానం మహాబిక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు, ఇచ్చోడ, సిరికొండ, నేరడిగొండ, గుడిహత్నూర్ మండలాల నుంచి మాలధారులు, భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు.

రూయాడీలో ఒకరి ఆత్మహత్య

తలమడుగు, డిసెంబరు 8 (ఆంధ్రజ్యోతి): తలమడుగు మండలంలోని రుయాడి గ్రామానికి చెందిన పిట్ల రాములు (35) అనే వ్యక్తి తాగుడుకు బానిసై మద్యం మత్తులో ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై అంజమ్మ తెలిపారు. వివరాల ప్రకారం. మండలంలోని రుయాడి గ్రామానికి చెందిన పిట్ల రాములు కులం వడ్డెర వృత్తి కూలీ పని చేస్తుంటాడు. కాగా గ్రామం గత సంవత్సరం కింద. దుబాయ్‌కి వెళ్లి వచ్చాడు. కూలి పని చేస్తూ జీవిస్తారు. వీరికి ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. రాములు మద్యం తాగుడుకూ బానిసై భార్యతో ఇంట్లో గొడవపడి 7వ తేదీన అర్ధరాత్రి 2 గంటలకు. ఇంట్లో దూలానికి ఉరి వేసుకున్నట్లు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.